కమ్యూనిటీ భవనాలను సద్వినియోగం చేసుకోవాలి



కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కౌడిపల్లి, జూలై 2 : కుల సంఘాల కోసం ప్రభుత్వం నిర్మించిన భవనాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో మంగళవారం ముదిరాజ్ భవనం, గౌడ సంఘ కమ్యూనిటీ భవనాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగుల కోసం ప్రభుత్వం వెంటనే క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా60వేల ఉద్యోగ పోస్టులు నిరుద్యోగులకు కల్పించిందని, ఎన్నికలకు ముందు 27వేల ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎన్నికల కోడ్ రావడంతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 27వేల ఉద్యోగాలు మేమే ఇచ్చామని ప్రచారం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజు, జడ్పీటీసీ కవిత, మండల అధ్యక్షుడు రామాగౌడ్, మాజీ సర్పంచ్ పద్మాకిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

అల్లాదుర్గం, జూలై 2 : ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. మంగళవారం అల్లాదుర్గం తహసీల్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న పెండింగ్ అర్జీలను పరిశీలించాలని సూచించారు. ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండరాదని, వంద శాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రికార్డుల పరిశీలన

పెద్దశంకరంపేట, జూలై 2 : మండలంలో ధరణిలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీ బాయి, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ శరనప్ప, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూముల పరిశీలన

రేగోడ్, జూలై 2 : మండల పరిధిలోని ఆర్ఇటిక్యాల్‌లో మంగళవారం ఇనాం భూములను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఈ భూముల వివరాల నివేదికను అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఆమె వెంట తహసీల్దార్ బాలలక్ష్మి, ఆర్ఐ ఫెరోజ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు హేమలతాశేఖర్‌గౌడ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీలు సుభాశ్‌రెడ్డి, యాదవరెడ్డి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి
- ప్రభుత్వ దవాఖానాల్లో జనరేటర్లు ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్సీ యాదవరెడ్డి
- మెదక్‌లో విద్యుత్తు పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- ముగిసిన జడ్పీ చివరి సమావేశం
- ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను సన్మానించిన జడ్పీ చైర్‌పర్సన్, గౌరవ సభ్యులు
- చైర్‌పర్సన్ దంపతులు, గౌరవ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 2 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉన్న డయాలసిస్ కేంద్రంలోని సమస్యలు పరిష్కరించాలని, డయాలసిస్ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జడ్పీ చివరి సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ హేమలతా శేఖర్‌గౌడ్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని ఆడిడోరియంలో జరిగింది. ఈ సమావేశానికి నర్సాపూర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డితో పాటు కలెక్టర్ రాహుల్ రాజ్, ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గౌరవ సభ్యులతో పాటు ఎంపీపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎజెండాలోని అంశాలను ప్రస్తవిస్తూ ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లా దవాఖానల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మెదక్ డయాలసిస్ కేంద్రంలో డైనేజీ సమస్యతో పాటు వానకాలంలో డయాలసిస్ కేంద్రంలోకి వర్షపు నీరు రావడం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో జనరేటర్లు పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి సూచించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాల్లో జొన్నలకు 8 కిలోలు, వరికి 5 కిలోల తరుగు తీస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు మెటీరియల్ కేంద్రాన్ని మెదక్‌లో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సునీతా లాక్ష్మారెడ్డి ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా చివరి సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను చైర్‌పరస్న్‌తో పాటు గౌరవ సభ్యులు శాలువాలతో సత్కరించి మెమోంటో బహూకరించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ దంపతులతో పాటు గౌరవ సభ్యులను ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు సన్మానించారు.

సహకరించిన సభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దయ తోనే ఈ పదవి వచ్చిందని జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా శేఖర్‌గౌడ్ అన్నారు. నేనొక సామా న్య గృహిణిని మాత్రమే అన్నారు. మావారు తెలంగాణ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు వెంటే నడి చారని భావోద్వేగంతో గుర్తు చేశారు. ఐదేండ్ల పదవీ కాలంలో సహకరించిన సభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామగ్రామాన హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

రెడ్డిపల్లిలో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

చేగుంట, జూలై 2 : ప్రతి గ్రామంలో ఎంపీపీ నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తామని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లిలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహులు, డైరెక్టర్ బాల్‌రాజు, రాములు, రవి, నజీర్, బాలయ్య, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, జడ్పీటీసీ బాబ్యానాయక్, ఎంపీటీసీలు

నర్సాపూర్, జూలై 2 : ప్రొటోకాల్ నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, జడ్పీటీసీ బాబ్యానాయక్, ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. సోమవారం నర్సాపూర్ మండల ప్రజా పరిషత్‌కు సంబంధించి రూ.8 లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించలేదన్నారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో ఎంపీటీసీలు గాయత్రి, శోభ, మున్సిపల్ వైస్ చైర్మన్ నయూమొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యంగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, షేక్ హుస్సేన్, జితేందర్‌రెడ్డి, రింగుల ప్రసాద్, బిక్యానాయక్ పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ

సేవా పతకాలు సాధించిన పోలీసులను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, జూలై 2 : రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తెలంగాణ రాష్ట్ర శౌర్య, మహోన్నత, ఉత్తమ, కఠిన సేవ, సేవా పతకాలకు ఎంపిక చేసింది. జిల్లా నుంచి తూప్రాన్ సేవా పతకానికి ఏఎస్సై బి.మల్లప్ప, తూప్రాన్ పీఎస్ సేవా పతకానికి హెడ్ కానిస్టేబుల్ ఎండీ ఒమర్, నార్సింగి పీఎస్ సేవా పతకానికి హెడ్ కానిస్టేబుల్ డి.పోచయ్య ఎంపికయ్యారని ఎస్పీ బాలస్వామి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎస్పీ అభినందించారు.

విద్యుత్ తీగలు తగిలి బాలికకు గాయాలు

రామాయంపేట, జూలై 2: ప్రమాదశాత్తు బాలికకు విద్యుత తీగలు తగిలి తీవ్రగాయాలైన ఘటన పట్టణంలోని బీసీ కాలనీలో జరిగింది. పట్టణానికి చెందిన యాదగిరి–భాగ్యల కుమార్తె లాస్య ఉదయం బిల్డింగ్ పైకి ఎక్కింది. బిల్డింగ్‌పై విద్యుత్ తీగలు వేలాడుతండడంతో బాలిక చేతికి తగిలాయి. వెంటనే కింద పడిపోయిన బాలికను కుటుంబ సభ్యులు రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

మొక్కలను సంరక్షించాలి

చిలిపిచెడ్, జూలై 2 : మండల పరిధిలోని పలు గ్రామాలను ఏపీవో శ్యాంకుమార్ మంగళవారం సందర్శించారు. చండూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలను గ్రామ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. గ్రామాల వారీగా తనిఖీలు చేపట్టి, వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నర్సరీల్లో పెంచే మొక్కలను గ్రామ పంచాయతీ అధికారులు సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జితేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం ఉన్నారు.

జీతాలు ఇచ్చేవరకు పనులు చేయం

నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

చిలిపిచెడ్, జూలై 2 : మండల పరిధిలోని చండూరు పంచాయతీలో కార్మికులకు 9 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇచ్చేవరకు పనులు చేయమని పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులు కార్మికులను ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని, గ్రామ కార్యదర్శిని, గ్రామ ప్రత్యేక అధికారిని అడగాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి జితేందర్‌ను వివరణ కోరగా.. పంచాయతీలో డబ్బు లేకపోవడంతో జీతాలు ఇవ్వలేదని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు యేసయ్య, రత్నయ్య, నారాయణ పాల్గొన్నారు.

నేడు వీడ్కోలు సమావేశం

కొల్చారం, జూలై 2 : ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ కోఆప్షన్ సభ్యుల పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశామని ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

రైతు భరోసాపై భిన్నాభిప్రాయాలు

- రైతుల అభిప్రాయాలను నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తాం
- డీసీవో కరుణ

నిజాంపేట: సమావేశంలో మాట్లాడుతున్న డీసీవో కరుణ

చిలిపిచెడ్ : సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్, అధికారులు

నిజాంపేట, జూలై 2 : సాగు చేస్తున్న భూములకు తప్పనిసరిగా రైతు భరో సా ఇవ్వాలని పలువురు రైతులు కోరారు. మంగళవారం నిజాంపేటతో పాటు కల్వకుంటలో స్థానిక పీఏసీఎస్ చైర్మన్లు బాపురెడ్డి, అందె కొండల్‌రెడ్డి అధ్వర్యంలో రైతు భరోసా పథకంపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సమావేశానికి మెదక్ డీసీవో కరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు పీఏసీఎస్ చైర్మన్లు మాట్లాడారు. రైతులు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. వాటిని నివేదికగా తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రాజ్ నారయణ, ఏఈవోలు కావేరి, శ్రీలత, నిజాంపేట, కల్వకుంట సీఈవోలు శోభరాణి, గోపాల్‌రెడ్డి, రైతు సమితి గ్రామ కో–ఆర్డినేటర్ రాంచంద్రరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో..

చేగుంట, జూలై 3 : రైతు భరోసాపై ప్రతి రైతుకు అవగాహన కలిగి ఉండాలని రామాయంపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ పేర్కొన్నారు. చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి సహకార సంఘం చైర్మన్ మ్యాకల పరమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు రైతు భరోసాపై అవగాహన కల్పించారు. అనంతరం రైతు భరోసాపై పలువురు రైతుల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో చేగుంట ఈవో హరిప్రసాద్, చైర్మన్ మ్యాకల పరమేశ్ తోపాటు వైస్ చైర్మన్ ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులు, సిబ్బంది నరేశ్, సత్యం, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

అర్హులకు రైతు భరోసా కల్పించండి

చిలిపిచెడ్, జూలై 2 : అర్హులైన రైతులందరికీ రైతు భరోసా కల్పించాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, పలువురు రైతులు అన్నారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేసే విషయంలో రైతుల అభిప్రాయాలు సేకరించేందుకు మంగళవారం సోమక్కపేట పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా సహకార సంఘం ఆడిట్ అధికారి కరుణాకర్, మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు సీజన్‌కు ముందేలా ఇస్తే, ఎరువులు, విత్తనాలు కొనుగోలుకు అప్పులు చేయాల్సిన అవసరం ఉండదని కొందరు రైతులు కోరారు. 10 ఎకరాల్లోపు రైతులకు మరికొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఈవో పోచయ్య, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, విఠల్, పోచయ్య, రాంరెడ్డి, యాదాగౌడ్, సువర్ణ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్, నర్సింహారెడ్డి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

పదికరాల్లోపు రైతులకు ఇవ్వాలి

10 ఎకరాల్లోపు భూమి ఉండి సాగు చేసిన వారికే రైతు భరోసా పథకం అమలు చేయాలి. ఈ డబ్బులు కూడా సీజన్ ప్రారంభానికి ముందే రైతు ఖాతాల్లో జమచేయాలి. అప్పుడే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో అప్పు చేయాల్సి వస్తుంది.
- బాల్‌రెడ్డి, రైతు, కల్వకుంట, నిజాంపేట

మహ్మద్‌నగర్ సొసైటీ ఆధ్వర్యంలో..

కౌడిపల్లి, జూలై 2 : మండల పరిధిలోని మహ్మద్‌నగర్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు భరోసాపై మంగళవారం రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార ఆడిట్ అధికారి కరుణాకర్ హాజరై రైతులతో మాట్లాడారు. 2018–19 ఖరీఫ్ సీజన్ నుంచి రైతు బంధు బీఆర్ఎస్ ప్రభుత్వం పంట సాయంకోసం ప్రవేశపెట్టిందని, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 2 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్‌కిరణ్, ప్రశాంత్‌లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి కేవలం 11 వేల ఉద్యోగాలు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు విడుదల చేసిన పోస్టులనే భర్తీ చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. దీన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయిప్రదీప్, శశాంకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేశ్

చేగుంట, జూలై 2 : బదిలీపై వెళ్తున ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి నవాత్‌సురేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాథమికోన్న త పాఠశాలలో ఉన్న ఎస్‌జీటీ ఉపాధ్యాయులను కూడా రిలీవ్ చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, తపస్ నా యకులు చక్రవర్తి, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ పేరిట..

పాపన్నపేట, జూలై 2 : బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయూ మెదక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దుర్గారాములు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషనలైజేషన్ పేరిట కొంతమంది టీచర్లకు రిలీవ్ ఆర్డర్లు ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు.

ఎంఈవో కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల కోలాహలం

ఉత్తర్వుల కోసంపడిగాపులు పడుతున్న ఉపాధ్యాయులు

నర్సాపూర్, జూలై 2 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను చేపట్టడంతో నర్సాపూర్‌లోని ఎంఈవో కార్యాలయ ఆవరణ మంగళవారం ఉపాధ్యాయులతో కోలాహలంగా మారింది. పది మండలాలకు ఒక్కరే ఎంఈవోగా ఉండడంతో ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయులు నర్సాపూర్ ఎంఈవో కార్యాలయానికి పోటెత్తారు. కార్యాలయంలో ఉపాధ్యాయులు కూర్చోడానికి సరైన స్థలం, కుర్చీలు లేకపోవడంతో కార్యాలయ ఆవరణలో శిథిలావస్థకు చేరిన పాత ఎంపీడీవో కార్యాలయ భవనంలో జాయినింగ్, రిలీవింగ్ ఉత్తర్వుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నియోజకవర్గ కేంద్రంలో పెద్ద హాలు నిర్మించాలని పలువురు ఉపాధ్యాయులు కోరారు.

ఉపాధ్యాయుల బదిలీలు

వెల్దుర్తి, జూలై 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 14 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా మరో 17 మంది టీచర్లు బదిలీపై వచ్చారు. గత కొన్నేండ్లుగా పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లగా ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు బదిలీపై వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు వచ్చారు. మంగళవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

చిన్నశంకరంపేట, జూలై 2 : చిన్నశంకరంపేటలోని నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న కామారం గ్రామానికి చెందిన సత్తయ్య మంగళవారం ఉద్యోగ విరమణ పొందాడు. ఈ సందర్భంగా ఆ శాఖ డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ ప్రదీప్, ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, సిబ్బంది ఈశ్వరయ్య లక్ష్మణ్‌లు సత్తయ్య, యాదమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

వెల్దుర్తి, జూలై 2 : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ అముద భాగ్యమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

పోలీసుల తనిఖీలు

నర్సాపూర్, జూలై 2 : పట్టణంలోని పలు కాలనీల్లో పోలీసులు మంగళవారం తనిఖీ చేశారు. ముంద్రాతి ప్రవీణ్‌కుమార్ ఇంట్లో తనిఖీ చేయగా రూ.35వేల విలువ చేసే నిషేధిత గుట్కాలను సీజ్ చేశామని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. నిషేధిత గుట్కాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామేని హెచ్చరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రధాని మోదీ స్పందించకపోవడం సిగ్గుచేటు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోశ్

నర్సాపూర్, జూలై 2 : నీట్ విద్యార్థుల సమస్యలపై ప్రధాని మోదీ స్పందించకపోవడం సిగ్గుచేటని, ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నీట్ సమస్యతో 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తు చిక్కుల్లో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 4న రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చారని తెలిపారు. విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నర్సాపూర్ డివిజన్ నాయకులు మహేందర్, రాజు, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

నిజాంపేట, జూలై 2 : నీట్ విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లింపు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ రేపు చేపట్టనున్న దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న హెచ్ఎం

రామాయంపేట, జూలై 2 : విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతున్నదని కాట్రియాల ఉన్నత పాఠశాల హెచ్ఎం గాలయ్య తెలిపారు. మండల పరిధిలోని కాట్రియాల పాఠశాల విద్యార్థులకు మంగళవారం హెచ్ఎం ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేశ్, శ్రీనివాస్, ఉమామహేశ్వర్‌గౌడ్, శంకర్, శ్యాంసుందర్, మహేందర్, గోపాల్, సలాఉద్దీన్ పాల్గొన్నారు.

మెరుగైన ర్యాంకులు

శివ్వంపేట, జూలై 2 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన ర్యాంకులు వస్తున్నాయని పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొంతాన్‌పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలను ఉపాధ్యాయులతో కలిసి ఆయన అందజేశారు. అంతకుముందు పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చింతల దుర్గారెడ్డి, బొల్లారం కుమార్, గంపల శ్రీనివాస్, అచ్చంపేట శ్రీనివాస్, వీర బోయిన భిక్షపతి తదితరులు ఉన్నారు.

మట్టి వ్యాపారులపై చర్యలు తీ